

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

గురువారం 28 మార్చ్ 2024

# సమస్యల పరిష్కారానికై.. కృషి చేస్తున్నాం..!

- ఫోన్ ట్యాపింగ్ నిందితులపై చర్యలు తప్పవు.
- టెట్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది
- బిఆర్ఎస్ పార్టీ ఆర్టిసిని నాశనం చేసింది.
- ఆర్టీసి అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది.
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి.
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.

**మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్షపాతాన్ని, కరువు కు సంబంధించిన అంశాన్ని రాజకీయం చేస్తుందనీ మంత్రి ప్రభాకర్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 లో వర్షపాతం ఎంత..?





2023 లో వర్షపాతం ఎంత.. కరువుకు బీఆర్ఎస్ కారణం అంటలేము..కాంగ్రెస్ కూడా కారణం కాదనే విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. వర్షాలకు ప్రకృతి కారణం.. దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని తెలిపారు.

వివరాలు 2లో

# ఎన్నికల నిర్వహణలో... సెక్టార్ అధికారులది కీలక బాధ్యత

**సెక్టార్ అధికారులకు మాక్ పోల్ శిక్షణ**
**జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



వివరాలు 2లో

## పలు పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సిపి అనురాధ

**సిపి అనురాధ**





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పరిధిలోని దుబ్బాక, భూంపల్లి, మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లను బుధవారం రోజున సిపి అనురాధ సందర్శించారు.

వివరాలు 6లో

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్





వివరాలు 4లో

## ఆసాని కుంట కబ్జా పరిరక్షించాలి

సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం అందజేత
ఐ ఎన్ టీ యు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి



వివరాలు 3లో

# సమస్యల పరిష్కారానికై..

# కృషి చేస్తున్నాం..!

## మంత్రి పొన్నం ప్రభాకర్



మొదటిపేజీ తరువాయి...

హరీష్ రావు మాజీ మంత్రి కాగానే వాస్తవాలకు భిన్నంగా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత కరువు రాలేదు, అరేబియా లో ఏర్పడిన ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గిందని పేర్కొన్నారు. గతంలో 1091.8 మి.మి లో వర్షపాతం నమోదైంది.. ఈసారి చాలా తక్కువ వర్షపాతం నమోదైందని చెప్పారు. గత సంవత్సరం వర్షాలు తక్కువగా పడ్డాయన్నారు.
డబుల్ బెడ్రూం లు కట్టిన వారినీ మీరు ఓట్లు అడగండి.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊర్లలో మేము ఓట్లు అడుగుతామని సవాల్ విసిరారు. 5 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు పడింది..మిగిలిన వారికి కూడా వేస్తమని ఎవరూ ఇబ్బంది పడరాదని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అప్పుల పాలైందనీ ఎద్దేవ చేశారు. గతంలో రైతు బంధు మార్చ్ నెల వరకు వేశారనీ గుర్తు చేశారు. చిన్న చిన్న పనులు చేసిన పెండింగ్ లో బకాయిలు ఉన్నాయన్నారు. 40 వేల కోట్ల పనులు బకాయిలను కాంగ్రెస్ పార్టీ పైన పెట్టిందన్నారు. అధికారం నుండి వెళ్ళేటప్పటికి 7 లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు 40 వేల కోట్ల బకాయిలు పడిందన్నారు. హాస్టల్ లో ఉన్న పిల్లలకు మెస్ బిల్లులు కూడా చెల్లించలేకపోయిందనీ తెలిపారు. పంట భీమా పథకం పెట్టక పోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. పంటల భీమా పథకం పెట్టీ ఉంటే రైతులు చనిపోయే వారు కాదు కదా అన్నారు. రైతులకు మద్దతు ధరలు ,కొనుగోలు కేంద్రాలు ఇలా ఏదీ ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కోర్టు తీర్పు ఇస్తే కూడా బి ఆర్ ఎస్ రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదనీ ప్రశ్నించారు. ప్రభుత్వాలు కలిసి పని చేయాలనీ, ప్రధాని వచ్చిన కలిసే పరిస్థితి బి ఆర్ ఎస్ కు లేదనీ అన్నారు. అధికారం పార్టీల తో సంబందం లేదు, కేంద్రంతో సత్సంబంధాలు ఉండి కేంద్రం నుండి రావాల్సిన వాటాను తప్పకుండా తీసుకుంటామన్నారు.
మెట్రో ,మూసి ,తాగు నీటి సమస్య .. తదితర అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా 100శాతం నీరు ఇచ్చామని కేంద్రానికి నివేదిక ఇచ్చారు.. ఇప్పుడు ఎక్కడికక్కడ ఇళ్లకు నీళ్ళు లేని పరిస్థితి ఉందన్నారు. తాగు నీటి కి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా కాపాడుతూ సప్లయ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కోసం సీఎస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. రైతాంగానికి నష్ట పరిహారం కి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రైతు బంధు ఇచ్చిన వాళ్ళని కాంగ్రెస్ ఓట్లు అడుగుతుంది.ఇవ్వని వాళ్ళని బి ఆర్ ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. ప్రాజెక్ట్ మానస పుత్రిక బి అర్ ఎస్ ది చెడిపోతే కాంగ్రెస్ బాధ్యతనా అని మండి పడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆర్టీసి లో 35 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్ అందిస్తున్నామన్నారు. 10 సంవత్సరాల్లో రేషన్ కార్డులు ఇవ్వలేదు..కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ప్రాసెస్ స్టార్ట్ చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామనీ ధీమా వ్యక్తంచేశారు. నియంతృత్వంగా పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కూడా కాకముందే కూలిపోతుందని అపశకునాలు పెడుతున్నారనీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఆర్టీసి ని నాశనం చేసింది బి ఆర్ ఎస్,కాంగ్రెస్ ఆర్టీసి నీ లాభాల్లోకి తీసుకొస్తునీదన్నారు. టెట్ అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ఎక్కడ సమస్యలు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం చట్ట విరుద్ధం,అలా చేస్తూ కొందరు రాక్షసానందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వం పల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ,డి సి సి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, సిద్ధిపేట కాంగ్రెస్ ఇంచార్జీ పూజల హరి కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ రమేష్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ అధికారులను ఆదేశించారు.బుధవారం కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులు తో సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరాపై సమీక్షించారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మాట్లాడుతూ సి ఎస్ శాంత కుమారి త్రాగునీటి సమస్యలపై జిల్లాల వారీగా చేపడుతున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన మేరకు జిల్లా కలెక్టర్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో త్రాగునీటి సమస్యను నివారించేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వేసవికాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. అలాగే గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో మళ్లీ రిపీట్ కాకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చివరిలో ఉన్న ఆయా గ్రామాలలో నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఇలు అన్ని గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో కలిగే సమస్యలు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగు నీటిని వృథా చేయకుండా ఎలా ఉపయోగించాలో గ్రామాలలో ఎంపీఓ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్స్ సమక్షంలో ప్రజలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నీరు వృథా చేయకుండా వాడుకోవడం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎం పి ఓ, పంచాయతీ సెక్రటరీలు మున్సిపల్ కమిషనర్, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ వివాహ వేడుకలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని నాగన్ పల్లి గ్రామనికీ చెందిన వడ్డె చెన్నయ్య, గారి కుమారుడు అయిన మోహన్ లక్ష్మీ వివాహం బుధవారం నాడు నాగన్ పల్లి గ్రామంలో రంగ రంగ వైభవంగా వివాహ వేడుక జరిగింది ఈయొక్క వివాహ వెడుకకు ముఖ్య అతిథితులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య , మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,మండల యూత్ అధ్యక్షుడు ప్రభాకర్,రాయికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ , మండల యువ నాయకులు మచేందర్, బస్వరాజ్, బాలాజీ సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో...

# సెక్టార్ అధికారులది కీలక బాధ్యత



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. ; ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడినప్పటి నుండి ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక బాధ్యతలు నిర్వాహర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి అన్నారు . బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి , పఠాన్ చెరువు పరిధిలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై మాక్ పోల్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్సిడి ప్రొజెక్టర్ ద్వారా మాక్ పోల్ డాక్యూమెంటరీని ప్రదర్శించారు..ఈ సందర్భముగా జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు సాంకేతిక అవగాహన కలిగి ఉండాలని తెలిపారు . ఎన్నికల అధికారులు, గతం లో ఎన్నికల విధులు నిర్వహించినా శిక్షణ అనేది చాల ముఖ్యమైనదిని తెలిపారు .ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ స్టేషన్ లలో మాకేపోలింగ్ నిర్వహించాలని , పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి సెక్టార్ అధికారులకు 12 పోలింగ్ స్టేషన్ ల పరిధి ఉంటుందని, సెక్టార్ అధికారులు ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, ఓటర్ లిస్టు ముందుగా పరిశీలించాలన్నారు. పిఓ లకు 01.04.2024 న, ఏ పి ఓ లకు 02.04.2024 తేదీలలో ఎన్నికల శిక్షణ ఉంటుందని, ఎన్నికల విధుల ఉత్తర్వులు ప్రకారం ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని , హాజరు కానివారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించారు . ఏ ఆర్ ఓ లు , తహసీల్దార్లు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు . శిక్షణా కార్యక్రమం లో ట్రైనింగ్ మెటీరియల్ అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరం లో ఈవీఎంలు ఎర్పాటు చేసి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , ఆర్డీఓలు, నోడల్ అధికారులు , ఎన్నికల సిబ్బంది హాజరైనారు.



# పార్లమెంటు ఎన్నికలు బహిష్కరిస్తాం బీసీ కాలనీ ప్రజలు

## పురపాలకసంఘం కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో మహిళలు బైఠాయింపు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన 2వ వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య బీసీ కాలనీకి త్రాగునీరు, మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా పార్లమెంటు ఎన్నికలు బహిష్కరిస్తామని 2వ వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు.బుధవారం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో మహిళలు బైఠాయించారు 2వ వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ





ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు బిసి కాలనీ వాసులు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ఈ సందర్భంగా పురపాలక సంఘం మేనేజర్ నిర్మలా రెడ్డి కి వినతి పత్రాన్ని కాలనీ వాసులతో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్ గోపాలమ్మ అందజేశారు. బొల్లారం పురపాలక సంఘం రెండో వార్డ్ బీసీ కాలనీ 1983లో ఏర్పడిందని, కానీ నేటి వరకు మౌలిక వసతులు కల్పనలో గత పాలకులు ఆ కాలనీలో ఉన్న 600 ఇండ్లు 4,000 మంది ప్రజానీకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె వాపోయారు. కనీసం లోకల్ నీరు కానీ మంజీరా నీరు కానీ లేని దుర్భర పరిస్థితి నెలకొనివుందని ఆవేదన వ్యక్తంచేశారు.విద్యుత్ వ్యవస్థ సరిగా లేదని, అభివృద్ధి చెందుతున్న సమయంలో కూడా నేటికి వీధిలైట్లు సరిగా లేని కాలనీగా బీసీ కాలనీ మాత్రమే ఉందని చెప్పారు. సీసీ రోడ్డు, అంగన్వాడి కేంద్రం, బస్తి దావఖాన గాని, కమ్యూనిటీ హాల్ గాని,రేషన్ షాపు గాని,పార్కు గాని, నోచుకోకపోవడం బీసీ కాలనీ యొక్క దుర్భర స్థితి అని చెప్పారు. 4,000 మంది ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతంలో రింగ్ రోడ్డుకు లోపల ప్రాంతంలో కనీసం వాకింగ్ ట్రాక్ లేకపోవడము కూడా చాలా దురదృష్ట కరం మౌలిక వసతులు కల్పనలో గత పాలకులు బీసీ కాలనీని పూర్తిగా గాలికి వదిలివేయడం జరిగిందన్నారు. గతంలో లోకల్ బాడీ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, లోకాయుక్త కోర్టుకి, మా సమస్యల గురించి అనేక సార్లు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కానీ ఎటువంటి స్పందన రాలేదు. గత 30 సంవత్సరాల నుండి ఓట్లు వేయించుకుంటూ అభివృద్ధిలో నిర్లక్ష్యం, కక్ష సాధింపు చర్యలు వల్ల తమ కాలనీ వాసులు ఎంతో వెనుకబడి పోయినట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ఓట్లు వేస్తూ వచ్చామని, కానీ తమకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించే లేదని, కనుక మేము కాలనీవాసులందరూ నిర్ణయించుకుని వచ్చే మే 13 నాడు జరిగే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారీగా కాలనీ వాసులు, ఇమ్రాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజు రెడ్డి జన్మదిన వేడుకలు

## భారీగా తరలివచ్చిన రాజిరెడ్డి అభిమానులు కార్యకర్తలు



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఘనంగా టీ పి సి సి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భారీగా తరలివచ్చి కేక్ కట్ చేయించారు అనంతరం ఎన్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని దంగూరియా ఆసుపత్రిలో పనులు పంపిణీ చేసి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆసాని కుంట కబ్జా నుండి పరిరక్షించాలి

## సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం అందజేత ఐ ఎస్ టీ యు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్:ఆసాని కుంట ను పరిరక్షించాలని ఐ ఎస్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కలెక్టర్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారంలోని ఆసాని కుంట సర్వే నెంబర్ 296/7/1,296/7/2 లలో ఓ వ్యక్తి కబ్జా కి పాల్పడి షెడ్లు నిర్మించి పరిశ్రమ కు అద్దె కు ఇచ్చారని గ్రామ పంచాయతీ, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించారని, గతంలో జిన్నారం తహశీల్దార్ కబ్జా కూల్చివేసిన సదరు వ్యక్తి కబ్జాలకు పాల్పడినట్లు తెలిపారు.వెంటనే



విచారణ జరిపి కబ్జాలకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకుని ఆసాని కుంట పరిరక్షించాలని ఆయన కోరారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి



జిన్నారం మేజర్ న్యూస్:మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జిన్నారం మండలం కాజిపల్లి గ్రామ శివారులోని గోల్డెన్ బుల్స్ ఆఫ్ ఇండియా క్రషర్ వద్ద చోటుచేసుకుంది. బొల్లారం సిఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా చెందిన కిష్టపాటి శ్రీనివాస్ రెడ్డి (42) కూలీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రస్తుత నివాసం వనస్థలిపురం బి.యన్.రెడ్డి కాలనీ. గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రోజు మాదిరిగా మంగళవారం ఉదయం 9:30 గంటలకు కాజిపల్లి శివారులోని గోల్డెన్ బుల్స్ ఆఫ్ ఇండియా క్రషర్ ప్రక్కన బాగా మద్యం సేవించిన మత్తులో పడుకొని అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు కిష్టపాటి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు సీఐ గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ ఐ దశరథ్, స్థానికులు పాల్గొన్నారు.

# వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ శుభకార్యాలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండర్ రెడ్డి ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్ బంధుమిత్రులు మండల గ్రామ నాయలులు తదితరులు పాల్గోన్నారు.



# నూతన వదూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణం లో బుధవారం రోజున పలు వివాహాలకు హాజరై నూతన వదూ వరులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆశీర్వదించారు. పట్టణం లో భైరి అంజయ్య గార్డెన్ లో జరిగిన నంగునూర్ మండల పి ఏ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ కూతురి వివాహనికి, బోలీస్ కన్వేన్షన్ హల్ లో జరిగిన ఎంపీడీఓ సమ్మి రెడ్డి కూతురి వివాహానికి, కొండ మల్లయ్య గార్డెన్ లో జరిగిన వివాహానికి, రెడ్డి ఫంక్షన్ హల్ లో జరిగిన కౌన్సిలర్ బింగి రాజేశం కుమారుని నిశ్చతార్తం కు, వడ్డే పల్లి దయానంద్ గార్డెన్ లో,



వైశ్య కన్వేన్షన్ హల్ లో, నిమ్రా గార్డెన్, పద్మ నాయక ఫంక్షన్ హల్ లో జరిగిన వివాహాలకు హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించారు

# తూప్రాన్ డివిజన్ కు కోర్టు మంజూరుపై హర్షం

## ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నా తీరని కల నెరవేరింది

ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు

తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో కోర్టు మంజూరు ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తీరని కల నెరవేరింది. తూప్రాన్ డివిజన్ కేంద్రానికి జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. తూప్రాన్ కు కోర్టు మంజూరు కావడం పట్ల యువ న్యాయవాది రామునిగారి వంశీక్రిష్ణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎంతో కల నుంచి ప్రజలు డిమాండ్ చేస్తున్న మున్సిఫ్ కోర్టును ప్రభుత్వం మంజూరు చేయడంతో ప్రజలకు న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయిందని పేర్కొన్నారు. వెంటనే కోర్టు పనులను



వెంటనే ప్రారంభించాలని కోరారు. వాస్తవంగా రెండేళ్ల క్రితమే తూప్రాన్ కు మున్సీఫ్ కోర్టు మంజూరైంది. మెదక్ జడ్జి ఇక్కడికి వచ్చి కోర్టును ఏర్పాటు చేయడానికి భవనం గురించి రెండు మూడు చోట్ల కాళీగా ఉన్న ప్రభుత్వ భవ నాలను పరిశీలించారు. అయితే కోర్టు మాత్రం ఏర్పాటు జరగలేదు. జిల్లాల విభజన సమయంలోనే గజ్వేల్, సిద్దిపేట కోర్టుల్లో ఉన్న వివిధ రకాల కేసులన్నీ మెదక్ కోర్టుకు బదిలీ అయ్యాయి.అప్పట్లో తూప్రాన్ కు కోర్టు మంజూరైనప్పటికీ ఆర్థిక శాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో కోర్టు ఏర్పాటులో జాప్యం అవుతూ వస్తోంది. ఇపుడు ఆర్థిక శాఖ కూడా ఓకే చెప్పడంతో ఇక తూప్రాన్ లో కోర్టు కార్యకలాపాలు త్వరలోనే మొదలు కానున్నాయి.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను బుధవారం రోజున జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింఘ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల నిర్వహణ గురించి పరిశీలించారు. తరగతుల నిర్వహణ, వసతుల గురుంచి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది తో సమావేశమాయ్యారు. పి జి ప్రవేశ పరీక్షలకు, ఉద్యోగ పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని చెప్పారు. ఈసందర్భంగా అనేక





మంది సాధకుల గురించి వివరిస్తూ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ సేవలను ఉపయోగించు కోవాలని చెప్పారు. అడ్మిషన్ ల కోసం కళాశాల ప్రిన్సిపాల్ సారథ్యం లో జరుతున్న ప్రచార కార్యక్రమాలగురించి తెలుకొని మరింత ప్రచారం చేయవలిసిందిగా సూచించారు. విద్యార్థులు మౌఖిక ప్రచారం ద్వారా కళాశాల అడ్మిషన్ల కై కృషి చేయాలన్నారు.కళాశాల అభివృద్ధి లో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆర్ యు ఎస్ ఏ నిధులు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పాడు.కళాశాల నుండి రాష్ట్రస్థాయి జిజ్ఞాస ప్రాజెక్టు కు మూడు సబ్జక్ట్ లు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ల్యాబరిటరీ నుండి ల్యాండ్ కు అనే విధంగా పరిశోధనలు ఉండాలన్నారు. భవిష్యత్ లో సమాజానికి ఉపయోగపడే పరిశోధకులుగా ఎదగాలని సూచించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జీవన్ కుమార్ మాట్లాడుతూ కళాశాల గురించి, ఇంకా కావలసిన వసతుల గురించి జేడీ కి విన్నవించారు.చివరగా కళాశాల ఆవరణలో జేడీ మామిడి మొక్క నాటారు.



# నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## – మెదక్ డిపిఓ యాదయ్య

రేగోడు సూర్య– మేజర్ న్యూస్: గ్రామాల్లో తాగు నీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు మెదక్ డిపిఓ యాదయ్య ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన రేగోడు తోపాటు కొండాపురం తదితర గ్రామాల్లో డిపిఓ పర్యటించి పలు రికార్డులు నీటి ట్యాంకులను పరిశీలించారు. గ్రామాల్లో ఎన్ని మిషన్ భగీరథ నీటి ట్యాంకులు, ఎన్ని బోరు బావులు ఉన్నాయని వివరాలను సేకరించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు రమేష్, అస్మా తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : బీరప్ప స్వామి వారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప కామరాతిల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బీరప్ప స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బీరప్ప స్వామి వారి దీవెనలతో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అంతకుముందు కురుమ సంఘం కుల పెద్దలు ఒగ్గు కళాకారులు కుల సాంప్రదాయాలతో డోలు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ దూల్మిట్ట, మద్దూరు మండలాల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య, మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, పార్టీ నాయకులు బర్మ రాజ మల్లయ్య, బండి చంద్రయ్య, కురుమ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## డిప్యూటీ డి, ఎం, అండ్ హెచ్, ఓ, ప్రభాకర్

మద్దూర్/మేజర్ న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హుస్నాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో ప్రభాకర్ హెచ్చరించారు. మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం వైద్య సిబ్బందికి దక్కుతుందని ఆయన అన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మూమెంట్ రిజిస్టర్ అటెండెన్స్ రిజిస్టర్ ఫార్మసీ రిజిస్టర్లు దానికి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సిహెచ్ఓ ప్రకాష్, సిహెచ్ఓ శేషగిరి, యు డి సి సదయ్య, ఫార్మసిస్ట్ సందీప్, ఏఎన్ఎం రమ్య తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు మరియు వెంకట్రాంరెడ్డి పైన ఫైర్ ఐన

# బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ద్వారకారవి ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం ఏర్పాటుచేసిన బిజెపి అధ్యక్షులు, శక్తి కేంద్రం ఛార్జీలు, కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గారు పాల్గొని హరీష్ రావు మరియు వెంకట్ రామ్ రెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డి పైన మండిపడ్డారు. కొజ్జా నా కొడుకుని, చేతగాని వాడని, వెంకట్రామిరెడ్డి, మెదక్ జిల్లాలో బి ఆర్ఎస్ ఎంపీ టికెట్ ను 100 కోట్లకు అమ్ముకున్నారని, రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములను ఎకరాకు 100 కోట్ల చొప్పున 10 ఎకరాలను అప్పట్లో కొన్నాడని, అందులోనుంచి నుంచి కెసిఆర్ కు ఒక ఎకరం, హరీష్ రావుకు మరోకరం, మిగతా ఎమ్మెల్యేలకు ఇంకో ఎకరం ఇచ్చి ఎంపీ టికెట్ను కొన్నాడని ఆరోపించారు. మెదక్ జిల్లాలో నాయకులేలేరా! ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని, మెదక్ జిల్లాపై తన పెత్తనం చూపెట్టుకోవడం మానుకోవాలని, దమ్ముంటే కరీంనగర్ లో పోటీ చేయాలని రఘునందన్ రావు హరీష్ రావు పై విరుచుకుపడ్డారు. రఘునందన్ రావుని కలెక్షన్ కింగ్ అంటావా, మీలెక్క రఘునందన్ అక్రమంగా అన్యాయంగా డబ్బు సంపాదించలేడని, అరేయ్ హరీష్ దమ్ముంటే సంగారెడ్డి అంబేద్కర్ చౌక్ వద్దకు రా బట్టలూడదీసి కొడతా. మల్లొకసారి రఘునందన్ రావుకు ఎత్తి చూపిస్తే రఘునందన్ ను ఊరుకోడు. మేము కూడా ఉప్పు కారం తిన్న వాళ్ళమే అని తెలియజేశారు. చూసుకుందాం రా. రఘునందన్ అంటే ఏమనుకుంటున్నావ్. అని సవాలు విసిరాడు. కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే పదేళ్లలో ఒక్కసారి కూడా పార్లమెంట్లో ఒక్కసారి కూడా మాట్లాడలేదని, ఎంఆర్ఎఫ్ కంపెనీలో బస్సుల కాంట్రాక్టు, ఇతర బిజినెస్ ల గురించి ఆలోచన తప్ప, ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం వెనకబడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసినటువంటి బీరయ్య యాదవ్ లేదా, తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసిన ఆర్ సత్యనారాయణ గారికి ఎంపీ టికెట్ ఇవ్వడం చేతగాని దద్దమ్మలని కెసిఆర్ హరీష్ రావు బిఆర్ఎస్.లో ఎంపీ టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని దీనిని మీడియా వారు ప్రజలకు తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు . ఇప్పటికే కారు పంచర్ అయ్యిందని, కవిత చెల్లెమ్మ అక్రమ మద్యం కేసులో తీఆర్ జైలుకుపోయిందని, ఇటువంటి దొంగలకు మళ్లీ ప్రజలు ఎలా ఓటు వేస్తారని అనుకుంటున్నారు. మద్యం అమ్మిన కవిత తీఆర్ జైల్లో కూడా బంగారు నగలు పెట్టుకోవడానికి కోర్టు పర్మిషన్ అప్లై చేసిందని, ఎంత విడ్డూరమని ఆయన ఎద్దేవా చేశారు. వెంకటరామిరెడ్డి రైతులకు వరి పండిస్తే ఉరి వేసుకోవాలని స్టేట్మెంట్ ఇచ్చిన సందర్భాన్ని మర్చిపోయారా ప్రజలు. అటువంటి నీతి, నికృష్టుడికి, బిఆర్ఎస్ సీటు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసం అని రఘునందన్ రావు మండిపడ్డారు. త్వరలోనే హరీష్ రావు కూడా తన ఆత్మ రక్షణ కొరకై కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని జ్యోతిష్యం చెప్పారు. కెసిఆర్ ది కుటుంబ పాలనని, వేల కోట్ల ఆస్తులు సంపాదించారని, పటాన్చెరులో హరీష్ రావు అక్రమ మైనింగ్ నిర్వహించారని, త్వరలోనే జైలుకు పోవడం ఖాయమని ఇది ప్రజలందరూ గమనించాలని మీడియా సాక్షిగా తెలియపరిచారు. ఇకనుండి మీడియా కూడా ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా చూపించాలని మీడియా మిత్రులను కోరారు. ఇప్పటివరకు దేశంలో మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను, తెలంగాణకు అందించిన ఫలాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఈసారి కచ్చితంగా బిజెపి సాధించే 400 సీట్లలో మెదక్ సీటు కచ్చితంగా ఉండబోతుందని తెలియజేశారు. కావున కార్యకర్తలు అందరూ భారీ మెజార్టీ సాధన దిశలో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ పులిమామిడి రాజు, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొప్పూరి సంగమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కొలుకూరి రాజశేఖర్, డాక్టర్ రాజు, సుధాకర్ రెడ్డి, ప్రభారీ కొండాపురం జగన్, ద్వారక రవి, ప్రవీణ్ యాదవ్, బిజెపి మండలాధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇన్చార్జిలు, మహిళా నాయకులు డాక్టర్ అరుణ, తేజస్విని, ఈశ్వరి రెడ్డి, మీనా గౌడ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ సన్నాహక కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రఘునందన్ రావు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గారి అధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి మరియు సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు తో కలిసి పాల్గొన్నారు. రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామానికి సీసీ రోడ్లు, హరితహారం, స్మశనవాటిక, రైతు వేదికలకు కేంద్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో నిర్మించినారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలము కమిషన్ ప్రభుత్వం మాత్రమే, బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన జిల్లా కు ఎలాంటి సంబంధం లేదని అతను పూర్తిగా అవినీతి పరుడు అని విమర్శించారు. వచ్చేది మోదీ ప్రభంజనం దానిలో 400 సీట్లలలో మెదక్ పార్లమెంట్ కుడా ఒక్కటి బీజేపీ గెలవబోతుంది, కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి ఒక్క కార్యకర్త బూత్ ను గెలవాలి అని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంఛార్జిలు, జిల్లా,రాష్ట్ర, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాన్సాన్ పల్లి వద్ద ఘోరం

## పెండ్లి బృందం ట్రాక్టర్ బోల్తా ఇద్దరు మృతి

**29 మంది గాయాలు ఇద్దరు పరిస్థితి విషమం**

**పెళ్లి ఇంట్లో విషాదం..**

**సంఘటన స్థలానికి చేరుకున్న జోగిపేట ఎస్ ఐ**



ఆందోల్ మేజర్ న్యూస్ : పెళ్లి జరగబోయే ఇంట్లో... తీవ్ర విషాదం నెలకొన్న ఈ సంఘటన బుధవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం మనసంపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చెందిన రాము కు అందరు గ్రామానికి చెందిన మహిళతో వివాహం గురువారం జరగాల్సి ఉండగా పెళ్లికూతురుని తీసుకెళ్లి ఎందుకు ట్రాక్టర్ పై అందోల్ కు వస్తుండగా అందోల్ మండల్ మాన్సాన్ పల్లి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సంగమ (45), బూదెమ్మ (52)లు అక్కడికక్కడే మృతిచెందగా మరో 29 మందికి గాయాలయ్యాయి. వీరుల ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యేక సాక్షులు తెలిపారు. మృతదేహాలను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ బాధితులను పరామర్శించి విచరణ చేపట్టారు.



# చేసిన సేవలకు గుర్తింపు అవార్డులు

## జిల్లా వైద్యాధికారి శ్రీరాములు




చేగుంట మేజర్ న్యూస్ :-ఉద్యోగులు తమ పదవీకాలంలో ప్రజలకు చేసిన సేవలే ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు తెస్తాయని, వారి చెంతకు అవార్డులు వాటంతట అవే చేరిపోతాయని జిల్లా వైద్యాధికారి శ్రీరాములు అన్నారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఫార్మసిస్టు గా ఎంపికైన చేగుంట పి.హెచ్. సి లో పనిచేస్తున్న పగడయ్య కు అవార్డు అందించారు. ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న పగడయ్యను జిల్లా వైద్యాధికారి శ్రీరాములు, జిల్లా ఉప వైద్యాధికారి అరుణ శ్రీ తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాధించుకున్న ఉద్యోగాన్ని బాధ్యతగా భావించి, తమకు చేతనైనంత లో ప్రజలకు సేవ చేసి, పదవీ విరమణ పొందితే జీవితాంతం సేవ చేసే మన్న సంతృప్తి మిగులుతుందని అన్నారు. మంచివారిని సమాజం ఎప్పటికీ గుర్తిస్తుందన్నా విషయాన్ని ప్రతి ఉద్యోగి గుర్తించాలన్నారు. సేవలలో ప్రథమ స్థానంలో నిలిచే వైద్య రంగంలో ఉద్యోగం పొందడం పూర్వజన్మ అదృష్టం అన్నారు. ప్రజలకు రెండో జన్మను ఇచ్చే అదృష్టం కేవలం వైద్య రంగానికే ఉందన్న విషయాన్ని అందులో పని చేసే ప్రతి ఒక్కరు గుర్తెరగాలన్నారు. వైద్యుడిని దేవుడిగా కొలిచే అదృష్టం మనకే దక్కిందన్నారు. అందుకే వైద్య సేవలు అందించే ప్రతి ఉద్యోగి తమ వద్దకు వచ్చే ప్రజలను, రోగులను గౌరవంగా చూడాలన్నారు. వారికి అందించాల్సిన ప్రతి సేవను అందజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజలు అనారోగ్యంతో వైద్య సిబ్బంది వద్దకు ఎంతో నమ్మకంతో వస్తారని, వారికి అవసరమైన చికిత్సలు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట సిహెచ్ఓ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 28
మార్చ్ 2024

# పలు పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సిపి అనురాధ




## సిపి అనురాధ

మొదటిపేజీ తరువాయి...
పోలీస్ అధికారులను సిబ్బందికి నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పించారు. సిద్దిపేట ఏసీపి మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, భూంపల్లి ఎస్ఐ రవికాంత్, మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి, నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి, అడిగి తెలుసుకుని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నుండి ఇప్పటి వరకు బైండోవర్ కేసుల గురించి, నాన్ బెయిలేబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిసెప్షన్, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, మరియు స్టేషన్లలో ఉన్న రికార్డ్స్ ను, విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ సిస్టం ఏ విధంగా పనిచేస్తుందో పరిశీలించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు అందరికీ బుక్స్ ఇవ్వడం జరిగింది. వారం రోజులలో సంబంధిత గ్రామాలకు చెందిన సమాచారాన్ని బుక్స్ లో పొందుపరచాలని తెలిపారు. రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించాలని గ్రామాలలో ఏం జరుగుతుంది అనే సమాచారాన్ని సేకరించాలని గ్రామంలో ఉన్న పెద్దలు యువకులతో కలిసి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఏదైనా సమాచారం ఉంటే వాట్సప్ గ్రూపులలో పంపించాలని సూచించారు ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఒక కుటుంబం గా సమిష్టిగా విధులు నిర్వహించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచుకోవాలని సూచించారు. ప్రజల యొక్క సమస్యలు తీర్చడానికి ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండే విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సంబంధిత విపిఓ ప్రత్యేక ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలన్నారు. ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బంది చేయాల్సిన మరియు చేయకూడని విధుల గురించి వివరించారు. ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి పోలీసుల విధులను గురించి వివరిస్తూ ఎన్నికల షెడ్యూల్లో ప్రకటించినప్పటి నుండి పోలిస్ సిబ్బంది ఎన్నికల కమిషన్ కింద పని చేస్తున్నామని గుర్తెరిగి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాద్యత పోలీసు శాఖ పై ఉంటుందన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ అధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎం సి సి వాయిలేషన్ కేసులు నమోదుచేయాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అందరితో మర్యాదగా ప్రవర్తించాలి. సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఉన్న ఎన్నికల వాతావరణ గురించి ముందుగానే గమనించి ఏదైనా సంఘటనను జరిగే సూచనలు ఉంటే వెంటనే పై అధికారులకు ముందుగానే తెలిజెయాలి, ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటననూ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండల పరిధిలో 24బీ7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారులు సిబ్బంది తరచుగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలన్నారు. విపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించి, ఎలక్షన్స్ కు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. గత ఎన్నికలలో గొడవలు జరిగిన గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికలలో కేసులు నమోదైన వారి పైన, మరియు చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు. ప్రతి విపిఓ గ్రామాలను సందర్శించినప్పుడు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని గ్రూప్ లలో సమాచారాన్ని పంపించాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏ విధంగా పని చేస్తున్నాయో తనిఖీ చేయాలన్నారు, పనిచేయని సీసీ కెమెరా సీసీ కెమెరాలు వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ప్రతి ఎలక్షన్ ఒక కొత్త అనుభవం నేర్పుతుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామములో ఏచిన్న సంఘటన జరిగినా సమాచారం వచ్చే విధంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెంపొందించుకోవాలన్నారు. పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. క్రిటికల్, నార్మల్ గ్రామాల గురించి, మరియు ట్రబుల్ మంగర్స్, పాత నేరస్తుల గురించి మరియు గత ఎన్నికలలో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో గోడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఏవరైనా పాల్పడితె వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.

## మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు సజావుగా పూర్తి చేయాలి: మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్,

- పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి.
- బిఎల్వోలు విఐపి ఓటర్ల జాబితా పరిశీలించాలి.
- రెండు చోట్ల నమోదైన విఐపి పేర్ల ను ఒకచోట తొలగించాలి.
- సెక్టోరియల్ అధికారులు బిఎల్వోలు, తహసిల్దార్లు
- ఏఆర్వోలు సమన్వయంతో పని చేయాలి.
- సంగారెడ్డి ,పటాన్ చెరు నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో సమావేశమైన మెదక్ ,సంగారెడ్డి జిల్లాల కలెక్టర్ లు.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పటాన్చెరు సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ని సమావేశం మందిరంలో సంగారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఏఆర్వోలు, తాసిల్దారులు ,నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అతిపెద్ద నియోజకవర్గం పటాన్చెరు నియోజకవర్గమని ఈ నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలలో 391 పోలీసు స్టేషన్లో 20 ఎగ్జిల్లరీ పోలింగ్ స్టేషన్ లు సంగారెడ్డి నియోజకవర్గంలో 281 పోలింగ్ స్టేషన్ లు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తతతో ఉండాలన్నారు. ఓటర్ల సంఖ్య పోలింగ్ కేంద్రాల సంఖ్య అత్యధికంగా ఉన్నందున ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన ఎన్నికల సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటివద్దె ఓటు వేసే సౌకర్యం:85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు వికలాంగులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇంటివద్దె ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. అలాంటి వ్యక్తులను గుర్తించే బాధ్యత ఆయా పోలింగ్ స్టేషన్ ల బిఎల్వోలది అన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, ధీర కాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వికలాంగులకు ఇంటి వద్ద ఓటు సౌకర్యం కల్పించడానికి అవసరమైన ఫారం 12 డి ని అందజేసి ఎక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని సూచించారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని విఐపి ఓటర్లను గుర్తించాలని బిఎల్వో లకు సూచించారు. రెండు చోట్ల ఓటర్లు గా నమోదైన విఐపి ఓటర్ల పేర్లను తొలగించే సమయంలో జాగ్రత్తతో వివరించాలని రెండు పోలింగ్ కేంద్రాల బిఎల్వోలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఏదో ఒకచోట పేరు తొలగించాలని సూచించారు. ఎన్నికల తర్వాత తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల నుండి ఈవీఎంలు, వివి పాట్లు నర్సాపూర్ లో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్ కు తరలించే బాధ్యత సెక్టోరియల్ అధికారులు నోడల్ అధికారులదే అన్నారు. అన్ని స్థాయిల ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమన్వయ సమావేశం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి , ఏఆర్వోలు తాసిల్దారులు నోడల్ అధికారులు సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా హెూమియోపతి వైద్యులు డా. ఐ.యస్.మూర్తి స్మారక ఉపన్యాసం

## దేవ్స్ హెూమియోపతి కళాశాల, హెచ్ఎమ్ఏటి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్. ఎం. ఎ.టి ) ప్రతి ఏటా మార్చ్ నెల లో నిర్వహించే డా. ఐ.యస్.మూర్తి స్మారక ప్రసంగం బుధవారం కీసర ప్రాంతంలోని దేవ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.హెచ్. ఎం. ఎ.టి. అధ్యక్షులు డా.కె.గోపాలకృాఎష్ణ స్వాగ్ తోపన్యాసం చేస్తూ... డా. ఐ.యస్ మూర్తి హోమియోపతి వైద్యానికి ముఖ్యంగా హెచ్. ఎం.ఎ .టిసంస్థ తరవున ఆయన అందించిన సేవల గురించి కొనియాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గాప్రసాద్ రావు తమ సంస్థ ద్వారా అందించే ఉచిత వైద్య సేవలు ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్య అతిథి , దేవ్స్ హోమియోపతి కళాశాల చైర్మన్ డా. సత్యదేవ్ మాట్లాడుతూ... దేవ్స్ హోమియో కళాశాల ప్రారంభం నుండి హెచ్. ఎం. ఎ .టి. వారు అందిస్తున్న సహకారంతో చాలా అభివృాఎద్ధికి దోహద పడిందని కొనియాడారు. అనంతరం దేవ్స్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీమతి విజయలక్ష్మి ( దేవి ) సత్యదేవ్ కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు.దేవ్స్ హోమియో కళాశాల ప్రిన్సిపాల్ డా.మర్రి రాంరెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.టి.మురళి నేతృాఎత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ హోమియో వైద్యురాలు , డా. ఐ. యస్.మూర్తి కుమార్తె డా. హేమ ప్రభ ప్రతి సంత్సరం హెచ్ .ఎం.ఎ.టి ద్వారా స్పాన్సర్ చేస్తున్న ఈ కార్యక్రమంలో గైనెక్ మరియు ప్రసూతి సమస్యల గురించి దేవ్స్ కళాశాల టీచింగ్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్.డా. జి.మాధవి , డా.మానస మరియు డా. సి.యల్ మోడి చారిటబుల్ హోమియో డిస్పెన్సరీ కసల్టంట్ ( హెచ్. ఎం . ఎ.టి ) డా.హర్షిత పూరే ప్రసంగించారు. డా.వేణుగోపాల్ గౌరి ముగింపు వాక్యాలతో సమాహారం చేశారు. హెచ్. ఎం. ఎ.టి తరవున దేవ్స్ కాలేజ్ ఫ్యాకల్టీ తో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దేవ్స్ కాలేజ్ మహిళా వైద్యులను సత్కరించారు. దేవ్స్ కాలేజ్ యాజమాన్యం తరవున హెచ్. ఎం. ఎ.టి. సభ్యులను అందరినీ సత్కరించారు.ఈ కార్యక్రమానికి హెచ్. ఎం. ఎ.టి. గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , టెక్నికల్ అడ్వైసర్ డా.సి.వి.స్వామి , స్పాన్సర్ డా.హేమ ప్రభ, ఉపాధ్యక్షులు డా. మాణిక్ ప్రభు, డా.గౌతం , డా.శృాఎతి , దేవ్స్ కళాశాల ఫ్యాకల్టీ , ఇంటర్నిలతో పాటు నగరానికి చెందిన ఇతర హోమియో వైద్యులు పాల్గొన్నారు. డా. చాముండేశ్వరి , డా.దృాఎవ్ వ్యాఖ్యానం చేయగా డా.గౌతం వందన సమర్పణ చేశారు.

# ఏడేండ్లు ఏం చేశామో గడపగడపకు తెలిపేందుకే ప్రజా ఆశీర్వాద యాత్ర

**- 28న శంషాబాద్‌లోని నర్కుడ గ్రామంలో గల శ్రీ సీతా రామచంద్ర స్వామి క్షేత్రం అమ్మపల్లి గుడి వద్ద ప్రారంభం**


**- చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోనూ యాత్ర**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :గ్రామాల అభివృాఎద్ధి బీజేపీతోనే సాధ్యమని,అందుకే ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్లే నియోజకవర్గం అజీజ్ నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ఆశీర్వాద యాత్ర ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. గురువారం 28వ తేదీ ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని, ప్రతిరోజు 10 నుంచి 20 గ్రామాలను తిరుగుతూ ప్రజలు చైతన్యవంతులు చేయడం జరుగుతుందన్నారు.నాలుగు నియోజవర్గంలో యాత్ర కొనసాగుతుందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ ఏడు ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గడప గడపకు తెలిసేవిధంగా చేయడం కోసమే ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించడం జరుగుతోందని కొండ విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని దీనికి ప్రతి ఒక్కరూ సైనిక శక్తిగా మారి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృాఎద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని పలు సూచనాలు చేశారు.లక్షల కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు ఒరిగింది లేదన్నారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.మోదీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెళ్ళి వివరించాలని తెలిపారు.గ్రామాల అభివృాఎద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృాఎద్ధి సాధ్యమని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని పిలువునిచ్చారు.పది సంవత్సరాలలో బీఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేయగా,అధికారం కోసం కాంగ్రెస్ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఈత బోధ చేశారు.ఈ సమావేశంలో రాజేందనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్, యువ నాయకుడు వైభవ్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పరమేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకుడు శ్రీకాంత్, రవి యాదవ్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సినీపోలిస్ ఇండియా దేవాంగ్ సంపత్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి



హైదరాబాద్, మేజర్ న్యూస్; భారతదేశంలో మొట్టమొదటి అంతర్జాతీయ సినిమా ఎగ్జిబిటర్, దేశంలోని ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ అయిన సినీపోలిస్ ఇండియా, మిస్టర్ దేవాంగ్ సంపత్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసిన సంపత్, వినోదం, రిటైల్ పరిశ్రమలలో రెండు దశాబ్దాల అమూల్యమైన అనుభవాన్ని తన కొత్త స్థానానికి తీసుకువచ్చారు.

మిస్టర్ దేవాంగ్ సంపత్ 14 సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటి నుండి సినీపోలిస్ ఇండియాలో అంతర్భాగంగా ఉన్నారు. తన పదవీకాలం మొత్తం, అతను అసాధారణమైన నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించాడు, కంపెనీ అభివృాఎద్ధి మరియు విజయాన్ని నడిపించాడు.భారతీయ వినియోగదారుల యొక్క అభివృాఎద్ధి చెందుతున్న డిమాండ్లు మరియు రిటైల్ పరిశ్రమపై వాటి ప్రభావం గురించి దేవాంగ్ యొక్క లోతైన అవగాహన సినీపోలిస్ యొక్క వ్యూహాత్మక దిశను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

సినిపోలిస్ ఇండియాలో మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం నాకు నిజంగా గౌరవంగా భావిస్తున్నాను. మా కస్టమర్‌లు మరియు వాటాదారుల అంచనాలను అధిగమించేందుకు మేము ప్రయత్నిస్తున్నందున, మా శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు వృాఎద్ధిని కొనసాగించడానికి నేను ఎదురుచూస్తున్నాను. దేవాంగ్ సంపత్ అన్నారు.సినిపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందినందుకు దేవాంగ్‌ని నేను అభినందించాలనుకుంటున్నాను. సినీపోలిస్ గ్లోబల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మిగ్యుల్ మియర్ అన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా గడపగడపకు ప్రచారం





హైదరాబాద్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి సంగీతా రెడ్డి బుధవారం శంషాబాద్ లోని ముచ్చింతల్ ఏరియాలో ప్రచారం చేశారు. ఈ ప్రాంతంలోని గడపగడపకు వెళ్లారు. ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించారు. వీధులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీకి ఓటు వేయమని అభ్యర్థించారు. ఇవి లోక్‌సభ ఎన్నికలు అని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కొండా విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ గడపగడపకు ప్రచారంలో స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. వీధులలోని మహిళలు ఆమెతో పాటు అడుగులో అడుగు వేశారు. జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సనోఫీ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

**(ఎస్‌ఎచ్ఐపిఎల్) వ్యాక్సిన్ బ్రాండ్లను పంపిణీ చేస్తునట్టు ప్రకటించిన డా.రెడ్డీస్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : సనోఫీ ఫీ హెల్త్కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఎచ్ఐపిఎల్) వ్యాక్సిన్ బ్రాండ్లను పంపిణీ చేస్తునట్టు డా.రెడ్డీ స్ ప్రకటించింది, దీని ప్రకారం సనోఫీ యొక్క విశ్వసనీయమైన పీడియాట్రిక్ అడల్ట్ వ్యాక్సిన్ బ్రాండ్లు హెక్సాక్సీ, పెంటాక్సిం, టెట్రాక్సిం ,మెనాక్ట్రా,ఫ్లుక్వాడ్రి, అడిసెల్,అవాక్సిమిలను ప్రోత్సహించడానికి పంపిణీ చేయడానికి డాక్టర్ రెడ్డీస్కు ప్రత్యేక హక్కులు ఉంటాయని, డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.వి.రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హెల్త్కేర్ నిపుణులతో భాగస్వామ్యం విస్తరించడానికి, భారతదేశంలో సనోఫీ యొక్క ,విశ్వసనీయమైన వ్యాక్సిన్ బ్రాండ్లను విస్తృాఎతంగా యాక్సెస్ చేయడంలో సహాయపడటానికి ప్రమోషన్ పంపిణీలో మా బలాన్ని ఉపయోగించుకునే అవకాశం లభించినం దుకు మేము సంతోషిస్తున్నాం అన్నారు. పోర్ట్ఫోలియో ఇప్పుడు టీకా విభాగంలో డాక్టర్ రెడ్డీస్కు బలమైన ఉనికిని అందిస్తుంది, భారతదేశంలోని వ్యాక్సిన్ ప్లేయర్ లలో రెండవ స్థానానికి మమ్మల్ని ముందుకు తీసుకువెళు తుంది. ప్రతి ఉత్పత్తి, భాగస్వామ్యం ద్వారా, 2030 నాటికి 1.5 బిలియన్ల రోగులకు సేవ చేయడం మా లక్ష్యం అని స్పష్టం చేశారు.

## ఉచిత కృత్రిమ అవయవ పరికరాలను వికలాంగులకు పంపిణీ చేసిన నారాయణ సేవా సంస్థాన్ సంస్థ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్ ఇసామియాబజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులకు ఉచిత కృత్రిమ అవయవ పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రంలోగల కంప్యూటర్ ప్రశిక్షణ కోర్సు గురించి మీడియా ప్రతినిధి రిధేష్ జాగిర్దార్,సంఘ సేవకురాలు పరమేశ్వరి శర్మ, ఆశోక్ కులకర్ణి,డైరెక్టర్ మహేంద్ర సింగ్ రావత్‌లు ప్రత్యేంకగా పలువురికి తగిన అవగాహన కల్పించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



కొమురవెళ్లి , మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం ఆధ్వర్యంలో కొమురవెళ్లి గ్రామ గౌడ సంఘం 43 మంది సభ్యులు బుధవారం రోజున మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కొమురవెళ్లి గ్రామ నూతన కమిటీ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో గౌడ సంఘం సభ్యులు మొత్తం 65 మంది ఉండగా అందులో కొంతమంది సభ్యులు వారి సొంత లబ్ధి కోసం కులం పేరు చెప్పుకొని లబ్ధి పొందుతున్నారు కులానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి కుటుంబ లబ్ధికోసం ఎన్నో ఎత్తుగడలు వేస్తూ మాయ మాటలు చెప్పుకుంటూ కుల సభ్యులకు ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడంతోనే 43 మందితో కమిటీ ఏర్పాటు చేసుకున్నాము అని అన్నారు మా గౌడ సంఘంలో కొంతమంది వ్యక్తులు వారి దొంత లబ్ధి కోసమే ఆలోచన అలాంటి వ్యక్తులతో ఎప్పటికైనా సంఘం బాగుపడే లక్షణాలు లేవని అన్నారు ఎన్ని రోజులైనా సంఘానికి మేలు చేసే ఆలోచన లేదని అన్నారు ఇలాంటి వ్యక్తులు ఉండడం వల్లనే గ్రామాలలో కుల సంఘాలు దెబ్బతీస్తున్నాయని అన్నారు మా సంఘం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు ఈరోజు 43 మంది గౌడ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినాము అని అన్నారు ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ పర్పాటక లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ ఆలయ డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్ ఎంపిటిసి లింగంపల్లి కవిత కనకరాజ్ సార్ల లింగం తదితరులు పాల్గొన్నారు

# తపాస్పల్లి నుండి కొండపాక సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

## డీసీసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : తపస్పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలంలోని 11 గ్రామాలకు తక్షణమే సాగునీరు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మండలంలోని 11 గ్రామాలకు 11 వేల ఎకరాలలో వరి పంట ఎండిపోయే స్థితిలో ఉందని వెంటనే సాగునీరు అందించి రైతుల అంది ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం అధికారులపై ఉందని ఆయన అన్నారు జనగాం నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు రైతులను రెచ్చగొట్టి కొండపాక మండలంకు రావలసిన డి 4 కాలువను మట్టితో పూడ్చివేయడం వల్ల తపాస్ పల్లి నీరు రాకుండా ఆటంకం కలుగుతుంది అని తపస్ పల్లి రిజర్వాయర్ డి ఈ ఆంజనేయులు సంప్రదిస్తే రేపటిలో గా ఉన్న మట్టిని తీసి వేయించి కొండపాకకు నీరు అందే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాడని ఆయన పేర్కొన్నారు రేపటిలో గా సమస్యలు పరిష్కరించకుంటే వేయి మంది రైతులతో నిరాహార దీక్షకు పూ నుకుంటానని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కష్టపడి వరి పొలం వేస్తే నీ రు లేక ఎండిపోవడం ఎంతో బాధ కలిగిస్తుందని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అతి త్వరలో కాలువ పనులు పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు గత ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు కృషితో కొండపాకకు నీళ్లు అందించిన వారిని ప్రభుత్వం మారగానే కొందరి నాయకులు రైతులతో కలిసి కొండపాక నీరు రాకుండా అడ్డుకట్ట వేశారని వారు తెలిపారు రైతులు ఎవరైనా ఒకటేనని రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుందని ఆయన పేర్కొన్నారు రైతులకు నష్టం వాటిల్లే పనులు ఎవరు చేసిన ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు అధికారులు వెంటనే స్పందించి కాలువ పనులు పూర్తి చేసి గేట్లు పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు నరసింహ చారి సురేందర్రావు శంభులు అమర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన నాబార్డ్ డీడీఎం సేసిల్ తిమోతి




కొండపాక మేజర్ న్యూస్ : నాబార్డ్ సహకారంతో కుక్నూరు పల్లి మండలం లకుడారం మరియు చిన్న కిష్టాపూర్ గ్రామాలలో మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ నేర్చుకున్న మహిళలకు నాబార్డ్ ఉమ్మడి మెదక్ జిల్లా డిడిఎం శ్రీ సేసిల్ తిమోతి గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత 20 రోజుల శిక్షణలో భాగంగా బుధవారం విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాబార్డ డిడిఎం మాట్లాడుతూ నేర్చుకున్న వర్కును నిత్యం ప్రాక్టీస్ చేస్తూ నిజజీవితంలో ఉపయోగిస్తూ పరిపూర్ణత సాధించాలి అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అదనపు ఆదాయం పొందడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మీరు సొంతంగా యూనిట్ లో ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంల ఐఆర్డిఎస్ సంస్థ డైరెక్టర్ రాజలింగం, సీసీలు యాకూబ్, నాగరాజు సిఏ లు కవిత, రేణుక మంగ, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు మహిళలు పాల్గొన్నారు.

### ఎండిన పంటలకు ఎకరాకు 15 వేల రూపాయల

# పంట నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



చేగుంట మేజర్ న్యూస్:-చేసిన పంటలు నీరు లేక ఎండలకు ఎండిపోయి రైతులు నష్టాలకు గురవుతున్నారని, ప్రభుత్వం వారికి ఎకరా కు15 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నార్సింగి మండల నర్సంపల్లి పెద్ద తండాలో ఎండిపోయిన వరి పంటలను నార్సింగి, చేగుంట మండలాల జ.డ్పి.టి.సి లు కృష్ణారెడ్డి ,ముదాం శ్రీనివాసుల తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన రబి పంటలు భూగర్భ జలాలు తగ్గిపోయి, అస్తవ్యస్త కరెంటు సమస్యతో, తీవ్ర ఎండలతో పంటలు ఎండిపోతున్నాయి అని అన్నారు. పంటల కోసం చేసిన శాశ్వత అప్పులు తీర్చే దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు అనేక పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు వారికి చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం పంటలకు ముందే రైతులకు సకాలంలో రైతు బంధు అందించి ఆదుకుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు బంధు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులకు ఇప్పటికీ ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల, బ్యాంకు అధికారులు రైతులను అప్పులు కట్టమని వేధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతు రుణమాఫీ చేయాలని, ఎండిన పంటలకు ఎకరాకు 15 వేల రూపాయలని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే రైతుల పక్షాన ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హామీల నుండి తప్పించుకునేందుకు ప్రభుత్వం పదేపదే బి.ఆర్ .ఎస్ పార్టీని, నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని ,ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసి బలవంతంగా తమ పార్టీలో చేర్చుకునేందుకు గేట్లు తెరిచా మని అనడం విడ్డూరంగా ఉందని, ఆయన రైతులకు ఉపయోగపడే నీటి కోసం ప్రాజెక్టుల గేట్లు తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, చేగుంట ,నార్సింగి మండల పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ శ్రీకృష్ణ నగర్ కాలనీ స్వస్తి శ్రీ చంద్రమాన శోభాకృత్ నామ సంవత్సర ఫాల్గుణ తదియ గురువారం తేదీ 28 మార్చి నుండి ఫాల్గుణ పంచమి శనివారం 30 మార్చి వరకు శ్రీ పంచముఖ ఆంజనేయ గణపతి నవగ్రహ శివలింగ సహిత నంది ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం శ్రీ మాధవనంద సరస్వతి స్వామి తోగుట వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరపడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాములు స్వీకరించగలరని ఆలయ కమిటీ వారు తెలియజేయడం జరిగింది.